TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 138 శుక్రవారం 10-01-2025 పేజీలు :06 వేల : 05/-

# భూభారతి”కి గవర్నర్ ఆమోదం

**- వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తెస్తాం**

**- ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తాం**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 09 :** చారిత్రాత్మకమైన భూ భారతి చట్టాన్ని గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు ఆమోదించిన నేపథ్యంలో వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూభారతి చట్టాన్ని రూపొందించామని , ఈ చట్టాన్ని ఆమోదించిన గవర్నర్ ప్రభుత్వం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు. అలాగే ఈ చట్టం తీసుకురావడానికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నా సహచర మంత్రి వర్గ సభ్యులందరికీ , ప్రజాప్రతినిధులు , రాత్రనకా, పగలనకా పనిచేసిన అధికారులు, సిబ్బందికి అలాగే ఈ చట్టానికి పలు సలహాలు సూచనలు ఇచ్చిన మేధావులకు రాష్ట్ర భూయజమానుల తరపున ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ చట్టంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని గురువారం సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రెవెన్యూ చట్టం -2020 వల్ల తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కోన్నారు .ఈ చట్టం తీసుకువచ్చి మూడు సంవత్సరాలు గడచినా కూడా విధివిధానాలను రూపొందించలేదు. భూ సమస్యలేని గ్రామం తెలంగాణలో లేదు. గత ప్రభుత్వం తమ వ్యక్తిగత స్వార్ధం కోసం ప్రయోజనాల కోసం రెవెన్యూ వ్యవస్దను పూర్తిగా చిన్నాభిన్నం చేసింది. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు అందించడానికి మా ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టింది . గ్రామాలలో రెవెన్యూ పాలనను చూడడానికి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని ఇందుకు సంబంధించిన కసరత్తు కొలిక్కివచ్చింది.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది.ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలి, రెవెన్యూ వ్యవస్దను ప్రజలకు చేరువ చేయాలన్నదే ఈ ప్రభుత్వ ఆకాంక్ష. ప్రజాపాలనలో ప్రజలు కేంద్రబిందువుగా మా ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని సామన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూశాఖలో అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేయాలి అని అన్నారు.

## రజక వృత్తి ఆధునికరణ, ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుంది




**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 09 :** బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రజక వృత్తి ఆధునికరణ ఉపాధి కల్పన అంశంపై రాష్ట్ర సదస్సు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కుల వృత్తుల ఆధునికరణ- ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిచ్చేయంతో ఉన్నదని మేము వృత్తుల్ని అభివృద్ధి పరచి ఆర్థిక బలోపేతం చేయడానికి తెలంగాణలో వృత్తిదారులందరినీ ఆదుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయబోతుందని ముఖ్యమంత్రి గారు చేతివృత్తుల పట్ల ఎంతో అభిమానంతో ఉన్నారని మీ సమస్యలు అన్నిటిని పరిష్కారం చేయడానికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. మరో ముఖ్య వక్త బీసీ కమిషన్ సభ్యులు బాల లక్ష్మి గారు మాట్లాడుతూ రజకుల ఆత్మగౌరవం విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. రజక వృత్తులపై జరుగుతున్న కుల వివక్షత ,కుల అవమానాలన అరికట్టడానికి తగిన రక్షణ చట్టాలు అవసరం ఉందని వారు తెలిపారు. వృత్తుల ఆధునికరణ ,ఉపాధి కల్పన కు తగిన ప్రణాళికలు బీసీ కమిషన్ ద్వారా మీకు సాయం సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్, తెలంగాణ రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య తీర్మానం ప్రవేశపెడుతు రజక వృత్తిదారులకు రుణాలు అందించాలని, ఉపాధి కల్పనకు మేకనైజ్ లాడ్రీలు ఏర్పాటు చేయాలని, ఉచిత విద్యుత్ పాత బిల్లులు వెంటనే చెల్లించాలని కామారెడ్డి లో రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి రమణ, ప్రొఫెసర్ సుదర్శన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు యం బాలకృష్ణ, సిమల్లేష్, మరియాల గోపాల్, జ్యోతి ఉపేందర్, అన్నారపు వెంకటేశ్వర్లు, ఎస్ సుభద్ర చిట్యాల మంజుల, పాయిరాల రాములు,తదితరు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల విద్యాసంస్థలలో ఔట్ సోర్సింగ్

## నియామకాల అక్రమాలపై విచారణ జరిపించాలి


**- ఎస్ఎఫ్ఐ గిరిజన సంఘం డిమాండ్**



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 09 :** రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకులాలలో అవసరం లేకున్నా, అవసరం ఉందనే పేరుతో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి పెషి ద్వారా 40 ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను సృష్టించి అక్రమంగా నియమించారు.ఇందులో పెద్ద ఎత్తున అక్రమాలకు జరిగాయి. కోట్లాది రూపాయల డబ్బులు చేతులు మారాయి. ఈ అక్రమాలపై సమగ్రమైన విచారణకు ఆదేశించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) - తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్ చేశాయి. గిరిజన సంక్షేమ విద్యాసంస్థలలో ఔట్ సోర్సింగ్ పేరుతో ఏలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉద్యోగాలు భర్తీ చేశారు. గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 40 ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను మంజూరు చేస్తూ ఆర్.సి.నెం:ఏ1/1217/2024 నవంబర్14వ తేదీన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి పేరుతో నియమాకాలను చేశారు. సాధారణంగా ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం ఏదైనా ఒకశాఖలో ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్టు నియమాకాలను జరపాలంటే అనుమతి పోందిన ఏజెన్సీ ద్వారా చేస్తారు. కానీ ఈ ప్రోసిజర్ పాటించకుండా గురుకుల శాఖ ద్వారా నియామకాలు జరపడం అంటేనే అనేక అనుమానాలు ఉన్నాయి.ఒక్కోక పోస్టుకు 2లక్షల నుండి5లక్షల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ అవినీతి, అక్రమాలకు అన్ని గిరిజన శాఖలో కొంతమంది అధికారులు ప్రమేయం ఉంది. వీరికి అశాఖ ముఖ్యకార్యదర్శి బందువు ద్వారా శాఖధికారులపై ఒత్తిడి చేసి ఇదంతా చేసారనే ఆరోపణలు ఉన్నాయి.క్రింద స్థాయిలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ కూడా ఏజెన్సీల ద్వారా నియామకాలు జరపకుండా ,ప్రత్యక్షంగా నింపితే వారికి వేతనాలు యే ఖాతా నుండి చెల్లింపు చేయాలో తెలియక అయోమయ స్థితిలో ఉన్నారు. ప్రిన్సిపాల్స్ ఈ ఉద్యోగాలు పోందిన వారిని జాయిన్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని వాపోతున్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎమ్మెల్యేలు సిఫార్సు చేశారనే పేరుతో 5పోస్టులు మంజూరు చేయడాన్ని బట్టి చూస్తే దీనిలో రాజకీయ నాయకులు ప్రమేయం, మరియు కోట్లాది రూపాయల అవినీతి జరిగినట్లు తెటతెల్లం అవుతుంది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజన శాఖలో గురుకులాలలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణకు ఆదేశించి, దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని కోరుతున్నాము.లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం హెచ్చరిస్తున్నాయి.

## 16న మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి జయంతి ఏర్పాట్లు పూర్తి చేయండి

**- సీఎస్ శాంతికుమారి**





**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 09 :** మాజీ కేంద్ర మంత్రి, దివంగత ఎస్. జైపాల్ రెడ్డి 83 వ జయంతిని ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 16 వ తేదీన ఎస్. జైపాల్ రెడ్డి జయంతిని స్టేట్ ఫంక్షన్ గా జరుపుతూ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెక్లెస్ రోడ్ లో జైపాల్ రెడ్డి మెమోరియల్ స్ఫూర్తి స్థల్ లో సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండీఏ కమీషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులు, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు శానిటేషన్, పార్కింగ్, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు.

# 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి

**- ఫిర్యాదుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 09 :** ఇందిరమ్మ లబ్దిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకురావడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ మాడ్యూల్‌ను మంత్రిగారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే indirammaindlu.telangana.gov.in కు ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదుపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలు ఫిర్యాదుదారుని మొబైల్ కు మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది. గ్రామాల్లో ఎంపీడీవో, పట్టణాల్లో మున్సిపల్ కమీషనర్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వెళ్తుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత



ఇస్తోంది,ఎలాంటి మధ్యవర్తులకు తావులేకుండా అర్హులైన వారికే ఇండ్లు మంజూరయ్యేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటుంది. వీలైనంత త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 8వ తేదీనాటికి హైదరాబాద్ మినహా 32 జిల్లాలలో 95 శాతం పూర్తికాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 88 శాతం పూర్తయింది. త్వరలో లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇండ్ల నిర్మాణానికి చేపట్టవలసిన కార్యాచరణపై దృష్టి సారించాలని అలాగే అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదటి విడతలో నివాసస్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని, రెండవ దశలో ప్రభుత్వమే నివాస స్థలంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని,అన్నారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాధలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేదని, ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేసి లబ్దిదారులే ఇండ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించాం. లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా ఇండ్లు నిర్మించుకోవచ్చని చివరి లబ్దిదారుని వరకు ఇండ్ల మంజూరు చేసి నిర్మించే బాధ్యత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని ఆయన మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# షేక్ హసీనా వీసా గడువు పొడిగించిన భారత్..!

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పాస్‌పోర్ట్ రద్దు చేయబడినప్పటికీ భారత ప్రభుత్వం ఆమె వీసాను పొడిగించింది. షేక్ హసీనా భారత్‌లో ఉండేందుకు వీసా గడువును హెూం మంత్రిత్వ శాఖ పొడిగించింది. దీంతో షేక్ హసీనాను భారత్ బహిష్కరించదని ఇప్పుడు తేలిపోయింది. బంగ్లాదేశ్‌లోని మహ్మద్ యూనస్ ప్రభుత్వం షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు అప్పగించాలని భారతదేశాన్ని డిమాండ్ చేసింది. తద్వారా ఆమెపై వివిధ కేసులలో కేసులు విచారించవచ్చు. షేక్ హసీనా పాస్‌పోర్ట్ రద్దు చేసిన తర్వాత కూడా వీసా గడువును పొడిగించారు. తాజాగా



హసీనా పాస్‌పోర్టును రద్దు చేస్తున్నట్లు బంగ్లా ప్రభుత్వం ప్రకటించింది. ఈ పరిణామాల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటూ హసీనా వీసా గడువును పొడిగించినట్లు సమాచారం. ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ద్వారా వచ్చిన అభ్యర్థన ఆధారంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, హసీనాకు శరణార్థిగా ఆశ్రయం కల్పించనున్నారన్న వార్తలను కేంద్రం ఖండించింది. గతేడాది ఆగస్టులో జరిగిన ఉద్యమాల కారణంగా 16 ఏళ్లుగా అధికారంలో ఉన్న షేక్ హసీనా ప్రభుత్వం పతనమైంది. ఈ నేపథ్యంలో హసీనా స్వదేశాన్ని వీడి భారత్‌కు వచ్చి రహస్య ప్రాంతంలో తలదాచుకున్నారు. షేక్ హసీనా ఆగస్టు 5న ఢాకా నుంచి బయలుదేరారు. తనను బంగ్లాదేశ్‌కు అప్పగించడం గురించి చాలా చర్చలు జరుగుతున్న సమయంలో వీసాను భారతదేశం పొడిగించింది. షేక్ హసీనాను భారత్ నుంచి అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇటీవల డిమాండ్ చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ తీసుకున్న ఈ నిర్ణయం చాలా కీలకంగా పరిగణించబడుతోంది. మహ్మద్ యూనస్ ప్రభుత్వం మాజీ ప్రధాని షేక్ హసీనా పాస్‌పోర్ట్‌ను రద్దు చేసింది. ఆమెపై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.

# ఉత్తరాది రాష్ట్రాలను వణికిస్తున్న చలి

**న్యూఢిల్లీ :** ఉత్తరాది రాష్ట్రాలను చలి వణికిస్తోంది. మరోసారి ఢిల్లీలో గాలి నాణ్యతలు (ఎక్యూఐ) పడిపోయాయి. గురువారం ఉదయం 7 గంటలకు ఢిల్లీలో 299 వద్ద ఎక్యూఐ నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఆదివారం నుంచి వరుసగా ఢిల్లీలో వాయునాణ్యతలు పడిపోతున్నాయి. దీంతో ఢిల్లీని పొగమంచు కమ్మేసింది. రహదారులు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. ఈరోజు ఉదయం 5.30 గంటలకు కనిష్ట



6.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. కాగా, ఉత్తరాది రాష్ట్రాలను చలి వణికిస్తున్న సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఈరోజు దట్టమైన మంచు కురిసింది. 7.30 గంటలకు లక్నోలో 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ప్రయాగ్‌రాజ్‌లో 7.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఐఎండి తెలిపింది. హర్యానా, అంబాలాలో జనవరి 14 వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. జమ్మూకాశ్మీర్‌లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. గురువారం 8.30 గంటలకు -3.2, గుల్మార్గ్ -4.6, పహల్గామ్‌లో -10.3, బనిహల్ 4.8, కుప్వారాలో -3.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది.

# ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

**భువనేశ్వర్ (మన వెలుగు) జనవరి 09 :** విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది.ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును



రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ ఛేవారు.ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు.విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హెూటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

# తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన ఒక్కొక్కరికి 25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

**అమరావతి (మన వెలుగు) జనవరి 09 :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠద్వార సర్వదర్శనం టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున ఇవ్వనున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. ఈ ఘటనలో గాయపడిని వారిని తిరుపతిలోని రుయా, స్విమ్స్ ఆస్పత్రులకు తరలించి చికిత్స



అందిస్తున్నారు. దీంతో పలువురు మంత్రులు ఆస్పత్రికి వెళ్లి బాధిత కటుంబాలను పరామర్శిస్తున్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా బాధితులకు అండగా ఉంటుందని మంత్రులు భరోసా కల్పిస్తున్నారు.కాగా తోపులాటలలో ఆరుగురు భక్తులు దుర్మరణం చెందారు. ఇందులో ఐదుగురు మహిళలు ఉన్నారు. గురువారం ఉద యం 5గంటలకు జారీచేసే వైకుంఠ ద్వారదర్శ నం టోకెన్ల కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో సిబ్బంది ముందుగా భక్తులను రోడ్లపై గుమికూడకుండా పార్కులో ఉంచారు. అనంతరం పద్మావతి పార్కు నుంచి భక్తులను క్యూలైన్లలోకి వదిలారు. ఈ సమయంలో ఒక్కసారిగా తోపులాట చోటుచేసుకుంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయకపోవడంతో తోపులాట జరిగిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# తొక్కిసలాట ఘటన పట్ల రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బాధపడ్డారని, మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చాలా మంది మరణించారని తెలిసి బాధపడ్డాను. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ పై ఒక పోస్ట్‌లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల



సంతాపం తెలిపారు. ఈ మేరకు ఎక్స్ పై ఒక పోస్ట్‌లో.. ప్రధానమంత్రి కార్యాలయం ఇలా పేర్కొంది. "ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. తమ సన్నిహితులను మరియు ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల నా సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది." అని పేర్కొన్నారు. తిరుమల కొండలపై వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల కోసం బుధవారం రాత్రి వందలాది మంది భక్తులు పోటీ పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు.

# తిరుపతిలో తొక్కిసలాట తీవ్ర బాధాకరం

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం తిరుపతి ఆలయంలో జరిగిన తొక్కిసలాట తీవ్ర బాధాకరం అని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలకు సాధ్యమైనంత సహాయం అందించాలని కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పోస్టు చేశారు. "తిరుపతిలో జరిగిన విషాదకరమైన తొక్కిసలాట తీవ్ర బాధాకరం. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపం. గాయపడిన వారందరికీ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని రాహుల్ గాంధీ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. "ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సాధ్యమైనంత సహాయం అందించాలని నేను కోరుతున్నాను" అని ఆయన పిలుపునిచ్చారు. తిరుమల కొండలపై ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం కోసం టిక్కెట్ల కోసం వందలాది మంది పోటీ పడుతుండగా బుధవారం సాయంత్రం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, అనేక మంది గాయపడ్డారని ఒక అధికారి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు (టిటిడి) చైర్మన్ బి.ఆర్. నాయుడు మాట్లాడుతూ ఒకరి మృతదేహాన్ని గుర్తించినట్లు తెలిపారు.

# టిబెట్ భూకంపం..


## 150 దాటిన మరణాలు..

భూకంపం వల్ల దాదాపు 8 లక్షల జనాభా కలిగిన టిబెట్‌లోని షిగాట్సే ప్రాంతంలో దాదాపు 3,609 ఇళ్లు ధ్వంసమయ్యాయని ప్రాథమిక సర్వేలో తేలింది. టిబెట్‌లో సంభవించిన భీకర భూకంపం ధాటికి చనిపోయిన వారి సంఖ్య 150 దాటింది. 300 మందికిపైగా ప్రజలు గాయాలతో ఆస్పత్రుల్లో చేరారు. భూకంపంతో ప్రభావితమైన ప్రాంతాల్లో ఇవాళ ఉదయం కూడా సహాయక చర్యలు మొదలయ్యాయి. దాదాపు 30వేల మంది ప్రజలు ఉండటానికి తాత్కాలిక గుడారాలను ఏర్పాటు చేశారు. దీన్నిబట్టి పెద్దసంఖ్యలో భవనాలు, ఇళ్లు కూలిపోయినట్లు తెలుస్తోంది. మొత్తం మీద తాత్కాలికంగా గుడారాలలో ఆశ్రయం పొందడం అక్కడి ప్రజలకు పెద్ద సవాలే. ఎందుకంటే ప్రస్తుతం టిబెట్‌లో టెంపరేచర్స్ చాలా తక్కువగా ఉన్నాయి. పలుచోట్ల మైనస్ 18 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అయినా చాలామంది భవనాల శిథిలాల కింద బిక్కుబిక్కుమంటూ రాత్రంతా గడిపారని తెలిసింది. భూకంపం వల్ల దాదాపు 8 లక్షల జనాభా కలిగిన టిబెట్‌లోని షిగాట్సే ప్రాంతంలో దాదాపు 3,609 ఇళ్లు ధ్వంసమయ్యాయని ప్రాథమిక సర్వేలో తేలింది. గాయపడిన వారికి చికిత్స చేయడానికి 500 మంది వైద్య సిబ్బందికి రంగంలోకి దింపారు. అత్యవసర చికిత్స అవసరమైన వారిని ఆస్పత్రులకు తరలించేందుకు 106 అంబులెన్స్‌లను మోహరించారు. మంగళవారం సాయంత్రానికి పలు టెంట్లు, ఆహార పదార్థాలు, విద్యుత్ జనరేటర్లు సహా అత్యవసర సామగ్రి భూకంప ప్రభావిత ప్రాంతాలకు చేరిందని తెలిసింది. టిబెట్ తమదే అని వాదిస్తున్న చైనా.. అక్కడి భూకంప ప్రభావిత ప్రజలకు వేగవంతంగా కనీస సౌకర్యాలను కల్పించలేకపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టిబెట్ చైనా ఆధీనంలో ఉండటంతో అక్కడ ఏం జరిగినా వెంటనే ప్రపంచానికి తెలియదు. టిబెట్‌లో మీడియా కవరేజీపై ఆంక్షలు ఉంటాయి.



## ఆశారాంతో ప్రాణహాని

**షాజహాన్‌పూర్ :** బాలికపై అత్యాచారం కేసులో వివాదస్పద అధ్యాత్మిక గురువు ఆశారాంకు మధ్యంతర బెయిల్ మంజారు చేసిన నేపథ్యంలో బాధిత కుటుంబం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఆశారాం జైలులో ఉన్న సమయంలోనే ఈ కేసుకు సంబంధించిన నలుగురు సాక్షులు హత్యకు గురయ్యారు. మరో ఇద్దరు సాక్షులు కనిపించకుండా పోయారు. అలాగే ఆశారాం జైల్లో ఉన్నప్పుడే జమ్ము, జోధ్‌పూర్, ఢిల్లీ, సురసాగర్‌ల్లో తనపై తప్పుడు కేసులు బనాయించినట్లు బాధిత బాలిక తండ్రి తెలిపారు. ఇప్పుడు ఆయన బయటకు వస్తే తమ కుటుంబం బతికిబట్టకట్టే అవకాశం ఉంటుందా? అని ఆయన ప్రశ్నించారు. మైనర్లపై నేరాలకు సంబంధించిన కేసుల్లో దోషులకు ఉరిశిక్ష విధించేవిధంగా చట్టాలు ఉన్నాయని చెబుతున్నా..ఆ చట్టాలన్నీ ఆశారాం విషయంలో ఎందుకు అమలు కావడం లేదో అర్థం కావడం లేదన్నారు. న్యాయస్థానాలు ఆశారాం పట్ల మెతక వైఖరిని కొనసాగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే బాధిత బాలిక కుటుంబానికి భద్రత పెంచినట్లు ఉత్తరప్రదేశ్ పోలీసులు బుధవారం వెల్లడించారు.



## విద్యార్థినిపై లైంగిక దాడి

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన ఘటనపై అసెంబ్లీ వేదికగా స్పందించారు. యూనివర్సిటీలో విద్యార్థినిపై జరిగిన దారుణం ఎవరికీ ఆమోదయోగ్యం కాదని, అది దారుణమని వ్యాఖ్యానించారు. చెన్నైలో విద్యార్థినిపై జరిగిన ఘటనను ఎవరూ ఆమోదించరు. విద్యార్థినిపై లైంగిక దాడి కరమైన చర్య అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. అయితే ఈ అంశాన్ని అడ్డంపెట్టుకుని కొందరు సభ్యులు మాటిమాటికి అన్నా యూనివర్సిటీ పేరు ప్రస్తావించడాన్ని ఆయన తప్పుపట్టారు. సభలో చాలామంది సభ్యులు ఒక యూనివర్సిటీ పేరును ప్రస్తావిస్తూ మాట్లాడుతున్నారు. కానీ నేను ఆ యూనివర్సిటీ పేరును ప్రస్తావించదల్చుకోలేదు. నేను ఆ పేరుకు కళంకం తేవాలనుకోవడం లేదన్నారు. ఎందుకంటే ఈ సభలో ఉన్నవారిలో చాలామందిని తయారు చేసింది ఆయనే. ఆ భావోద్వేగంతో నేను ఆ పేరును పక్కన పెడుతున్నా అని సీఎం అన్నారు. మా ప్రభుత్వం బాధితురాలికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటుంది. నేరం జరిగిన తర్వాత నిందితుడిని అరెస్ట్ చేయకపోయినా, అతడిని కాపాడే ప్రయత్నాలు జరిగినా ప్రభుత్వాన్ని నిందించవచ్చు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసినా, వేగంగా విచారణ చేయిస్తున్నా ప్రభుత్వాన్ని నిందించడమనేది రాజకీయ ప్రయోజనాల కోసమే అని స్టాలిన్ ఆరోపించారు. సభలోని సభ్యులంతా లైంగిక దాడి ఘటనపై మాట్లాడారు. ఒక్కరు తప్ప మిగతా అందరూ నిజమైన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని చెడుగా చూపించడమే ఆ ఒక్క సభ్యుడి పని అన్నారు. ఇటీవల అన్నా యూనివర్సిటీలో గణశేఖరన్ అనే వ్యక్తి 19 ఏళ్ల విద్యార్థినిపై దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు క్యాంపస్ భవనం వెనుకాల తన స్నేహితుడితో మాట్లాడుతుండగా నిందితుడు చూశాడు. ఆమె స్నేహితుడిని బెదిరించి వెళ్లగొట్టి ఆమెపై లైంగిక దాడి చేశాడు. ఘటనపై విద్యార్థిని తన స్నేహితునితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటికి వచ్చింది.



## మహిళలు షేక్ ఫాతిమాను ఆదర్శంగా తీసుకోవాలి

సిర్పూర్, (మన వెలుగు) జనవరి 09 : మహాత్మా జ్యోతి రావుపూలే, ఆయన సతీమణి సావిత్రి బాయి పూలేలతో కలసి విద్యకు దూరంగా ఉంచబడిన బడుగు, బలహీన వర్గాలలో, ప్రధానంగా బాలికల చదువు కోసం ఫాతిమా షేక్ అవిశ్రాంతంగా కృషి చేశారనీ, ఇలాంటి గొప్ప వారిని నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో తొక్కిసలాట తీవ్ర బాధాకరం

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం తిరుపతి ఆలయంలో జరిగిన తొక్కిసలాట తీవ్ర బాధాకరం అని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలకు సాధ్యమైనంత సహాయం అందించాలని కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పోస్టు చేశారు. "తిరుపతిలో జరిగిన విషాదకరమైన తొక్కిసలాట తీవ్ర బాధాకరం. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపం. గాయపడిన వారందరికీ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని రాహుల్ గాంధీ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. "ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సాధ్యమైనంత సహాయం అందించాలని నేను కోరుతున్నాను" అని ఆయన పిలుపునిచ్చారు. తిరుమల కొండలపై ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం కోసం టిక్కెట్ల కోసం వందలాది మంది పోటీ పడుతుండగా బుధవారం సాయంత్రం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, అనేక మంది గాయపడ్డారని ఒక అధికారి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు (టిటిడి) చైర్మన్ బి.ఆర్. నాయుడు మాట్లాడుతూ ఒకరి మృతదేహాన్ని గుర్తించినట్లు తెలిపారు.



## జమిలి ఎన్నికలపై జెపిసి తొలి భేటీ

**న్యూఢిల్లీ :** 'ఒక దేశం-ఒకే ఎన్నిక' బిల్లును పరిశీలించేందుకు ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ సంఘం (జెపిసి) నాడిక్కడ తొలిసారి సమావేశమైంది. జమిలి ఎన్నికలపై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న ఆందోళనపైన ఇది దృష్టి సారించనుంది. బిజెపి ఎంపి పిపి చౌదరి నేతృత్వంలోని 39 మంది సభ్యుల కమిటీ పార్లమెంట్ భవనంలో జరిపిన ఈ ప్రారంభ సమావేశానికి కేంద్ర శాసన, న్యాయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు హాజరై ప్రభుత్వ వాదనను వినిపించారు. అదే సమయంలో సిపిఎం సభ్యులు కె. రాధాకృష్ణన్‌తో సహా ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదిత బిల్లుపై తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం ఓ పెద్ద సూట్‌కేస్‌లో 18వేలకు పైగా పేజీల పత్రాలను కమిటీ సభ్యులకు అందజేశారు.జమిలి ఎన్నికలపై ప్రతిపక్ష, బిజెపి ఎంపిల మధ్య తీవ్ర చర్చ జరిగింది. కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా, సిపిఎం నేత రాధాకృష్ణన్, ఆప్ నేత సంజరు సింగ్, టిఎంసి నేత కళ్యాణ్ బెనర్జీతో సహా ప్రతిపక్ష ఎంపిలు ఖర్చు తగ్గుతుందనే అంశాన్ని ప్రశ్నించారు. మరోవైపు బిల్లుల్లోని నిబంధనలను బిజెపి ఎంపిలు సమర్థించారు. కాంగ్రెస్, టిఎంసి, సిపిఎం, డిఎంకె, ఆప్ తదితర పార్టీలు బిల్లుల్లోని రాజ్యాంగ ఉల్లంఘలను ఎత్తి చూపారు. "నిబంధనలు రాజ్యాంగానికి విరుద్ధంగానూ, ఫెడరలిజంపై దాడి చేసే విధంగానూ ఉన్నాయి" అని ఆందోళన వ్యక్తం చేశారు. "డబ్బు ఆదా చేయడం కంటే ప్రజల ప్రజాస్వామ్య హక్కులను సమర్థించడం చాలా ముఖ్యం" అని స్పష్టం చేశారు. బిల్లులు రాష్ట్రాల హక్కులకు భంగం కలిగిస్తున్నాయని విమర్శించారు. బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించడానికి జెపిసికి కనీసం ఒక సంవత్సరం సమయం ఇవ్వాలని ప్రతిపక్ష ఎంపిలు సూచించారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఇవిఎం) అవసరమని కాంగ్రెస్ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. ఒకే దేశం- ఒకే ఎన్నిక ఆచరణ సాధ్యం కాని సంస్కరణ అని, ఈ అంశంపై అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని సిపిఎం ఎంపి కె. రాధాకృష్ణన్ డిమాండ్ చేశారు. కేంద్రం ప్రతిపాదించిన బిల్లులు రాష్ట్రాల అధికారాలను లాక్కుంటూ సమాఖ్య సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు.



## స్పేస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రధాని అనుమతి

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) కొత్త ఛైర్మన్‌గా ఎస్ వి.నారాయణన్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచిందని, అలాంటి సంస్థలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇస్రో చాలా గొప్ప సంస్థ అని, గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారని, ఈ సంస్థలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన నియామకం గురించి తొలుత ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు వీ నారాయణన్ చెప్పారు. ప్రధానియే అన్నీ డిసైడ్ చేస్తున్నారని, పీఎంవో తనను కాంటాక్ట్ అయ్యిందని, ప్రస్తుతం ఇస్రో ఛైర్మెన్ ఎస్ సోమనాథ్ కూడా తనకు ఫోన్ కాల్ చేశారని, కొత్త అపాయింట్మెంట్ గురించి చెప్పినట్లు ఆయన వెల్లడించారు. ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నదని, చంద్రయాన్-4తో పాటు గగన్‌యాన్ మిషన్లు తమ ముందు ఉన్నట్లు ఆయన తెలిపారు. చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ.. స్పేడెక్స్ మిషన్‌ను డిసెంబర్ 30వ తేదీన చేపట్టామని, జనవరి 9వ తేదీన స్పేడెక్స్ శాటిలైట్ల డాకింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గగన్‌యాన్ కూడా ఇస్రో ముందున్న అతిపెద్ద ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు. ఇస్రో మాక్ 3 వెహికిల్ ద్వారా అమెరికాకు చెందిన కమర్షియల్ శాటిలైట్‌ను కూడా ప్రయోగించనున్నారు. గగన్‌యాన్ రాకెట్ అసెంబ్లింగ్‌కు చెందిన పనులు కూడా శ్రీహరికోట్లో ప్రోగ్రెస్ అవుతున్నాయి. చంద్రయాన్3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. క్రూ లేకుండా మాడ్యూల్‌ను ప్రయోగించే దాని కోసం ఇస్రోలో పనులు జరుగుతున్నాయన్నారు. జీఎస్ఎల్వీ ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ శాటిలైట్ను పంపేందుకు శ్రీహరికోటలో వర్క్ జరుగుతోందన్నారు.



## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ప్రిన్సిపాల్

**ఇల్లందు, (మన వెలుగు) జనవరి 09 :** ఇల్లందు ప్రభుత్వ మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ కాలేజ్ ప్రిన్సిపాల్ బి. కృష్ణ కాంట్రాక్టు ఉపాధ్యాయురాలి బిల్లు చేసేందుకు 10 వేలు డిమాండ్ చేసాడు. అందులో 2000 కొచ్చర్ల రామకృష్ణ అటెండర్ లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీకి అధికారులకు పట్టుపడ్డారు. ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు.



# ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించాలి

## - కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేర్చాలి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 09 :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చి ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. గురువారం బాసర మండల కేంద్రంలో 21 మందికి కళ్యాణ లక్ష్మి, ఇద్దరు లబ్ధిదారులకు షాది ముబారక్, 22 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ఇచ్చిన లాగే కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయలు ఇస్తున్నారని, తులం బంగారం ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని ప్రభుత్వం మారితే తమ సమస్యలు తీరుతాయని భావించారని ఏడాది గడుస్తున్నా పేదలకు రేషన్ కార్డు ఇవ్వడం లేదన్నారు. పేదోడు గూడు లేక అష్ట కష్టాలు పడుతుంటే సర్వేల పేరుతో కాలయాపన చేస్తూన్నారని ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. బాసర అభివృద్ధికి 42 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాసర ఆలయ పునర్నిర్మాణ విషయంలో అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు. గత పాలకుల వైఖరి మూలంగా బాసర అభివృద్ధికి నోచుకోలే దన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా తాను సమస్యలపై పోరాటం చేస్తున్నానని, ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

**సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ :** ఉపాధి హామీ నిధులు 11 లక్షల రూపాయలతో బాసర లో చేపట్టనున్న సి సి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం టాక్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.

**కేంద్రీయ విద్యాలయం ప్రారంభం కోసం తాత్కాలిక భవనం పరిశీలన :** బాసరలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం దృష్టి సారించిన ఎమ్మెల్యే, త్వరలో విద్యాలయాన్ని ప్రారంభించేందుకు తాత్కాలిక భవనాలను పరిశీలించారు. విద్యార్థులకు అనువుగా ఉండే విధంగా భవన ఎంపిక చేసేందుకు ఆయన రెండుచోట్లకు వెళ్లి భవనాన్ని పరిశీలించి, అధికారులకు, స్థానిక నాయకులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, తాజా మాజీ జెడ్పిటిసి సావలి రమేష్, మాజీ ఎంపీపీ విశ్వనాథ్ పటేల్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి పాండే, నాయకులు ప్రతాప్ రావ్,బిద్దు రమేష్, నారాయణరెడ్డి, మధు పటేల్, యోగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా

# ట్రాఫిక్ నిబంధనలను పరిశీలించిన డీఎస్పీ రఘు చందర్



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 09 :** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ధర్మపురి ఆలయంలో మరియు పట్టణ పరిసర ప్రాంతాల్లో సందర్శిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతగా ముక్కోటి ఏకాదశి జరుపుకోవాలని ఆలయ అధికారులు మరియు పోలీస్ సిబ్బందితో కలిసి పలు సూచనలు చేశారు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్.ఈ కార్యక్రమంలో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి అలాగే ధర్మపురి సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్లు, పెగడపల్లి ఎస్ఐ, జగిత్యాల జిల్లా ఆర్ఐ, ఆర్ఎస్ఐ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**ముధోల్ (మన వెలుగు) జనవరి 09 :** పట్టణంతో పాటు బైంసా మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గురువారం పంపిణీ చేశారు. 37 మంది లబ్ధిదారులకు 11 లక్షల 50వేల రూపాయలను చెక్కుల రూపంలో అందించారు. ఆరోగ్యపరంగా కష్ట కష్టకాలంలో 37 చెక్కులను సీఎం రిలీఫ్ ఫండ్ ఎంత ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బైంసా పట్టణ బిజెపి అధ్యక్షులు ఎను పోతుల మల్లేష్, కౌన్సిలర్లు తోట విజయ్, రావుల సువర్ణ పోశెట్టి, సీనియర్ నాయకులు సోలంకే భీమ్రావ్, బిజెపి మండల అధ్యక్షులు భూమేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోటలింగురాం, నాయకులు అనిల్, గాలి రాజు, కాసారోళ్ల ప్రవీణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజలకు అన్ని విధాలుగా

# మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నాం

## - పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

**శేర్లింగంపల్లి (మన వెలుగు) జనవరి 09 :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ ఎస్టేట్స్ లో 28 లక్షలు అంచనా వ్యయంతో, సాయి నగర్ దర్గా లో 20 లక్షలు అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులు ప్రజలతో కలసి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు నీరుడి గణేష్ ముదిరాజ్, రాములు గౌడ్, షేక్ చాంద్ పాషా, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, విద్యా సాగర్ రెడ్డి, ఎస్వియన్ రాజు, రవి శంకర్ నాయక్, కాలే బసవరాజు, తిరుపతి యాదవ్,బుడుగు తిరుపతి రెడ్డి, మంగళరావు తిరుపతి, దీపక్ కచ్చావా,విజయ్ శర్మ, జనార్దన్, శివ రాజు, దాసరి కృష్ణ,రేవతి, రమాకాంత్,గిరి, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడుగా ప్రశాంత్ కుమార్



**నారాయణ పేట ప్రతినిధి (మన వెలుగు) జనవరి 09 :** నారాయణ పేట్ జిల్లా కార్యాలయం లో జరిగిన బీజేపీ ముఖ్యం నాయకులసమావేశం లో కోస్గి బీజేపీ అధ్యక్షులుగా పాలెం ప్రశాంత్ కుమార్ ను జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యం అతిధిగా జిల్లా ఎన్నికల అధికారిగా మాజీ ఎమ్మెల్యే చింతల రామ్ చెంద్ర రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, బీజేపీ గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ రాబోవు కాలంలో జరిగే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానంలో గెలిచి తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని అన్నారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ప్రశాంత్ మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన మండల, జిల్లా, నియోజకవర్గం, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమం లో జిల్లా ఉపధ్యక్షులు మదన్, అసెంబ్లీ కో కన్వీనర్ కోటకొండ రాము, మాజీ అధ్యక్షులు సీబీ వెంకటేష్, బీడీలా శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రి, తదితరులు పాల్గొన్నారు.

# మన వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన తహసీల్దార్



**గొల్లపెల్లి (మన వెలుగు) జనవరి 09 :** నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకొని మన వెలుగు పత్రిక క్యాలెండర్ ను గొల్లపెల్లి తహసీల్దార్ వరందన్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారులకు తీసుకోచ్చే బాధ్యత విలేకరులదేనని గుర్తు చేసారు.రాత్రి పగలు తేడా లేకుండా ప్రజల కోసం పని చేస్తున్న విలేకరులకు తమ అభినందనలు తెలియజేసారు. అనంతరం మన వెలుగు క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు దూమ్ దాం



**నారాయణ పేట ప్రతినిధి (మన వెలుగు) జనవరి 09 :** మందే మాదిగల గుండెచప్పుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న పిలుపుమేరకు.రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఏపూరి సోమన్న నేతృత్వంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ డప్పు స్వామి ఆధ్వర్యంలో పాము నాగులు దండోరా ధూంధాం కళా బృందం చే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన లో భాగంగా ఈ రోజు కోస్గి పట్టణంలో మాదిగ జాతి గొప్పతనాన్ని మాదిగ జాతిగా జరిగిన నష్టాన్ని వారి హక్కుల్ని ఏబీసీ డి ల వర్గీకరణ సాధనలో పడ్డ కష్టాల గురించి ఈరోజు కళాకారులు డప్పు చప్పులతో కోస్గి మాదిగ కాలనీలో మరియు జానంపల్లి మమ్మదాబాద్ గండేడ్ గ్రామాలలో మండలాలలో కళాకారులు తమ ఆటపాట సాగించి ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు పిలుపునందుకుని ప్రతి మాదిగ బిడ్డ సంకకు డప్పు వేసుకొని హైదరాబాద్ తరలివిధంగా కళాకారుల దండోరా ధూమ్ ధామ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం నాయకులు రొట్టె శేఖర్, ముల్గరా కురుమయ్య, డప్పు కళాకారులు చిందులు వేస్తూ ధూంధాం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాకారులు డప్పు నాగరాజు వర్మ,జిల్లా ప్రచార కార్యదర్శి వీరపాగ శివకుమార్, ఝాన్సీ,బాలేశ్వర,రోజా ప్రవీణ్, నారాయణపేట జిల్లా డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు ప్రమోద్ మాదిగ, ప్రధాన కార్యదర్శి సురేందర్ దుబాయ్ కృష్ణ,ముదిరెడ్డిపల్లి కృష్ణ, ఎంఆర్పిఎస్ నాయకులు జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

# పిఆర్టియుతోనే సాధ్యం



**ముధోల్ (మన వెలుగు) జనవరి 09 :** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పిఆర్టియు (టిఎస్) సంఘంతోనే సాధ్యమని జిల్లా ప్రధాన కార్యదర్శి బి వి రమణారావు అన్నారు. గురువారం ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. వసంతరావు సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు ఇటీవల ప్రభుత్వం అనుమతి ఇచ్చిన మ్యూచువల్, స్పౌజ్, అనారోగ్య ఉపాధ్యాయ బదిలీలుకు సంబంధించిన ఉత్తర్వులు త్వరలో ఇప్పించడానికి రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు . త్వరలోనే నూతన పిఆర్సి- 2023 అమలు కోసం కృషి చేస్తున్నామన్నారు. హెల్త్ కార్డు లేకుండా ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారని త్వరలోనే అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం ఉచితంగా అందేలా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేశామన్నారు. గురుకులాల, మోడల్ పాఠశాలలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. సంవత్సరం నుండి ఉపాధ్యాయులకు రావలసిన అన్ని రకాల పెండింగ్ బిల్స్ ను త్వరలో మంజూరు చేయడానికి ఆర్థిక శాఖ కార్యదర్శికి ప్రాతినిధ్యం చేశామన్నారు. ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన వసంతరావుకి ఉపాధ్యాయుల తరపున సన్మానించి ఉత్తర్వులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమణారెడ్డి, తానూర్ మండల విద్యాధికారి బి. నరేందర్, కాంప్లెక్స్ ప్రాథమిక ఉపాధ్యాయులు నరసింహ చారి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు. ఏ మల్లారెడ్డి, పి. గజ్జరం, జిల్లా ఉపాధ్యక్షులు పి. రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆహాడ్, బై%శీ%సా మండల అధ్యక్షులు గంగాధర్, వివిధ ఉన్నత పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, బి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సునీల్ .రిటైర్డ్ ఉపాధ్యాయులు ఏ రాజేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సాయి గౌడ్, సురేందర్, సూర్యకాంత్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**ముధోల్ (మన వెలుగు) జనవరి 09 :** ముధోల్ సమీపంలో ఆటో బోల్తా పడి పదిమంది గాయపడడంతో బాధితులంతా భైంసా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుందడంతో వారిని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని ఆరోగ్య విషయమై వాకబు చేశారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన డాక్టర్లకు సూచించారు.పేద ప్రజల సేవకై వారి పరిరక్షణలో అహర్నిశలు కృషి చేస్తూనే ఉంటానని, నియోజకవర్గ ప్రజలు నా బిడ్డలతో సమానమని ఎల్లవేళలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.అయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.


## పదవ తరగతి విద్యార్థులపై దృష్టి సారించండి



**ముధోల్ (మన వెలుగు) జనవరి 09 :** పదవ తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా విద్యాధికారి రామారావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల ద్వారా ప్రోత్సహించాలని ఆదేశించారు. బడికి రాని విద్యార్థుల ఇండ్లను సందర్శించి పోషకులతో మాట్లాడి బడికి వచ్చే విధంగా చూడాలన్నారు. పదవ వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థుల చదువులో తల్లిదండ్రులు కూడా భాగస్వామ్యం ఉండాలని, వారి భవిష్యత్తు కోసం ఆలోచించే తల్లిదండ్రులు వారి విద్య పట్ల కూడా పరిశీలన చేస్తూ ఉపాధ్యాయులను సంప్రదించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును ఎలా తీర్చి దిద్దాలోనని ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ రాజేశ్వర్, లింబాద్రి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## 2026 కల్లా ఏఐతో ఉద్యోగావకాశాలు

భారతదేశంలోని ప్రతి వ్యక్తి, సంస్థకు సాధికారత కల్పించాలనేది మైక్రోసాఫ్ట్ లక్ష్యమని చెప్పిన సీఈవో సత్య నాదెళ్ల .. భవిష్యత్‌లో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఏర్పడుతుందన్నారు. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో భారతీయ నిపుణులు ముందుంటారని, 2026 కల్లా ఏఐతో



ఆదేశంలో అనేక ఉద్యోగావకాశాలు రానున్నాయి. మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సిఇఒ సత్య నాదెళ్ల బుధవారం దేశంలో అనేక భాగస్వామ్యాలను ప్రకటించారు. ఇందులో 5 లక్షల మందికి నైపుణ్యం కల్పించడానికి ప్రభుత్వానికి చెందిన 'ఇండియా మిషన్'తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌కు చెందిన ఒక విభాగం అయిన ఇండియా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో అవగాహన ఒప్పందం,ఏఐని కొత్త ఆవిష్కరణలకు, దేశవ్యాప్తంగా వృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎంఓయూలో భాగంగా మైక్రోసాఫ్ట్, ఇండియా కలిసి 2026 నాటికి విద్యార్థులు, అధ్యాపకులు, డెవలపర్‌లు, ప్రభుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలతో సహా 500,000 మందికి వ్యక్తులకు నైపుణ్యాన్నిఅందించనున్నారు. అలాగే 2030 నాటికి 10 మిలియన మందికి ఏఐ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఎన్నడూ లేని విధంగా 3 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెడుతున్నందుకు సంతోషిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ పెట్టుబడి భారత్‌లో ఏఐ ఆవిష్కరణలకు ఊతం ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ ప్రాంతీయ విస్తరణకు పెద్దపీట వేస్తోందన్నారు. దేశంలో 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టడం సంతోషంగా ఉందని, దేశంలోని నలుమూలలా ఏఐ క్లౌడ్ విస్తరణ కార్యక్రమాలు చేపడుతున్నామని, 20 వేలమందిని ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు గతంలోనే ప్రకటించామన్నారు. చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కూడా ఏఐ స్కిల్స్?పై శిక్షణ ఇస్తామని, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో భారతీయ నిపుణులు ముందు వరుసలో ఉంటారన్నారు. ఏఐ ఆవిష్కరణలలో భారత్ పురోగమిస్తోందని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. ఇండియా మిషన్ ప్రయోజనాలను దేశంలోని ప్రతి మూలకు విస్తరించడానికి, సాంకేతికత, వనరులకు యాక్సెస్ చేయడానికి ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి మేము సంతోషిస్తున్నామని మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ చందోక్ అన్నారు. భారతదేశంలోని ప్రతి వ్యక్తి, సంస్థకు సాధికారత కల్పించాలనేది మైక్రోసాఫ్ట్ లక్ష్యమని చెప్పిన సత్య నాదెళ్ల .. భవిష్యత్‌లో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఏర్పడుతుందన్నారు. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో భారతీయ నిపుణులు ముందుంటారని, అందుకే, 2025 నాటికి 2 మిలియన్ల మందిని ఏఐ నిపుణులగా తీర్చిదిద్దే ఉద్దేశంతో గతంలో 'అడ్వాంటేజ్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

## వచ్చే బడ్జెట్‌లో ప్రతి వ్యక్తికి ఆరోగ్య, జీవిత బీమా పాలసీ ఉంటుందా..?

టర్మ్ ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వం ప్రత్యేక పన్ను మినహాయింపు వర్గాన్ని ప్రకటించవచ్చని గుప్తా చెప్పారు. దీంతో జీవిత బీమా కొనుగోలు పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతుంది. ఇది కుటుంబ ఆర్థిక భద్రతకు భరోసా ఇస్తుంది. అయితే ప్రభుత్వానికి ఆదాయంలో స్వల్ప నష్టం వాటిల్లుతుంది. ప్రతి వ్యక్తికి జీవిత బీమా పాలసీ, ఆరోగ్య పాలసీ ఉంటుందా? ఇందుకోసం ప్రభుత్వం పక్కా ప్రణాళికను రూపొందించింది. ఇది 2025 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించబడవచ్చు. ప్రభుత్వం 2047 నాటికి సార్వత్రిక బీమా కవరేజీని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే ప్రతి వ్యక్తికి హెల్త్ పాలసీ, జీవిత బీమా పాలసీ అందించాలన్నదే ప్రభుత్వ ప్రయత్నమని అర్థం. ఇందుకోసం ప్రభుత్వం 20247 లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే భారీ సంస్కరణలు చేపట్టాల్సి ఉంటుందని బీమా రంగ నిపుణులు అంటున్నారు. ఫిబ్రవరి 1, 2025న కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి భారీ సంస్కరణలను ప్రకటించవచ్చని పీబీ ఫిన్‌టెక్ ప్రెసిడెంట్ రాజీవ్ గుప్తా తెలిపారు. ఆర్థికంగా సురక్షితమైన, బీమా చేయబడిన భారతదేశాన్ని సృష్టించడంలో ఈ కేంద్ర బడ్జెట్ చాలా ముఖ్యమైనదని ఆయన అన్నారు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ పరిమితి రూ. 1.5 లక్షలు అని ఆయన తెలిపారు. దాదాపు 10 ఏళ్లుగా ఈ పరిమితిని పెంచలేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ పరిమితి గణనీయంగా తగ్గుతోంది. దీన్ని వెంటనే పెంచాలి. సెక్షన్ 80సి పన్ను చెల్లింపుదారుల పన్ను భారాన్ని తగ్గించడంలో సహాయపడటమే కాకుండా దీర్ఘకాలిక పొదుపులు, పెట్టుబడుల కోసం ప్రజలను ప్రోత్సహిస్తుందని పన్ను నిపుణులు అంటున్నారు. సెక్షన్ 80%జ% కింద అనేక పెట్టుబడి, పొదుపు ఎంపికలు ఉన్నాయి. వీటిలో క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే, దీర్ఘకాలంలో భారీ ఫండ్ సృష్టించవచ్చు. పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎల్ దీనికి ఉదాహరణలు. పెట్టుబడి కోసం ఉత్తమ ఎంపికలలో రెండూ చేర్చారు. టర్మ్ ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వం ప్రత్యేక పన్ను మినహాయింపు వర్గాన్ని ప్రకటించవచ్చని గుప్తా చెప్పారు. దీంతో జీవిత బీమా కొనుగోలు పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతుంది. ఇది కుటుంబ ఆర్థిక భద్రతకు భరోసా ఇస్తుంది. అయితే ప్రభుత్వానికి ఆదాయంలో స్వల్ప నష్టం వాటిల్లుతుంది. కానీ, ఇది కుటుంబాల ఆర్థిక భద్రతను పెంచుతుంది. దీంతో సంక్షేమ పథకాలపై ప్రజలు ఆధారపడడం తగ్గుతుంది. ఇది దీర్ఘకాలంలో ప్రభుత్వం తన ఆర్థిక లోటును తగ్గించుకోవడానికి సహాయపడుతుంది. ఆరోగ్య బీమా ప్రీమియంపై మినహాయింపు పరిమితిని పెంచాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ప్రస్తుతం, ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80డి ప్రకారం, 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు ప్రీమియంలో రూ. 25,000 వరకు మినహాయింపు పొందుతారు. 60 ఏళ్లు పైబడిన వారికి రూ.50,000 మినహాయింపు లభిస్తుంది. ప్రభుత్వం ఈ పరిమితిని పెంచాలని గుప్తా చెప్పారు. 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికి, మినహాయింపు పరిమితి రూ. 50,000 ఉండాలి. 60 ఏళ్లు పైబడిన వారికి, మినహాయింపు పరిమితి రూ. 1 లక్ష ఉండాలంటున్నారు.

## ఖాతాదారులకు గుడ్ న్యూస్ చెప్పిన హెచ్‌డీఎఫ్‌సీ..




ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఖర్చులు, అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది పరిపాటిగా మారింది. ముఖ్యంగా వాహనాల కొనుగోలు కోసం రుణాలతో పాటు ఇల్లు కట్టుకోవడానికి, ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి వివిధ రుణాలను బ్యాంకులు అందిస్తూ ఉంటాయి. అయితే తాజాగా ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ తన ఖాతాదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. కొన్ని రుణాలపై వడ్డీ రేటు తగ్గింపును ప్రకటించింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎంపిక చేసిన లోన్ కాలపరిమితి కోసం తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసీఎల్ఆర్)లో 5 బేసిస్ పాయింట్ల (బీపీఎస్) వరకు తగ్గింపును ప్రకటించింది. జనవరి 7, 2025 నుంచిఈ సవరించిన రేట్లు అమల్లోకి వచ్చాయి. ఈ తాజాగా తగ్గింపు రుణంపై వడ్డీ అనేది 9.15 శాతం నుంచి 9.45 శాతం మధ్య ఉంటాయి. ఎంసీఎల్ఆర్‌లో ఈ తగ్గింపు రుణగ్రహీతలకు వారి రుణాలపై వడ్డీ రేట్లను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎంసీఎల్ఆర్‌తో అనుసంధానించిన వ్యక్తిగత, వ్యాపార రుణాల వంటి ఫ్లోటింగ్ రేటు రుణాలపై ఈఎంఐ కూడా తగ్గుతాయని స్పష్టం చేస్తున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్‌ని 9.20 శాతం నుంచి 5 బీపీఎస్ తగ్గించి 9.15 శాతానికి సవరించింది. అయితే ఒక నెల, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేట్లు వరుసగా 9.20 శాతం నుంచి 9.30 శాతంగా ఉన్నాయి. ఆరు నెలలు, ఒక సంవత్సరం, మూడు సంవత్సరాల ఎంసీఎల్ఆర్ రేట్లు ఒక్కొక్కటి 5 బీపీఎస్ తగ్గించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎంసీఎల్ఆర్‌తో పాటు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బెంచ్ మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు (పీఎల్ఆర్) సంవత్సరానికి 17.95 శాతంగా ఉంది. నిర్దిష్ట రుణాలకు వర్తించే బేస్ రేటు 9.45 శాతానికి సెట్ చేశారు. అలాగే గృహ రుణాల కోసం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేట్ (ఈబీఎల్ఆర్)ని అనుసరిస్తుంది. ఇది పాలసీ రెపో రేటుతో అనుసంధానించి ఉంటుంది. ప్రస్తుత రెపో రేటు 6.50 శాతంగా ఉంది. అడ్జస్టబుల్ రేట్ హోరిమ్ లోన్స్ (ఏఆర్‌హెచ్ఎల్) వడ్డీ రేట్లు లోన్ వ్యవధిలో మారుతూ ఉంటాయి. బ్యాంకులు కొంత మందికి ప్రత్యేక గృహ రుణ రేట్లను ఆఫర్ చేస్తూ ఉంటారు. వీరికి రెపో రేటుతో పాటు 2.25 శాతం నుంచి 3.15 శాతం అదనపు మార్జిన్ ఆధారంగా వడ్డీ రేట్లను 8.75 శాతం నుంచి 9.65 శాతం మధ్య వడ్డీ రేటు ఉంటుందని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రతినిధులు చెబుతున్నారు. ఎంసీఎల్ఆర్ అనేది ఒక నిర్దిష్ట రుణానికి ఆర్థిక సంస్థ విధించే కనీస వడ్డీ రేటు అని అర్థం.

## రూపాయి నూతన రికార్డ్ పతనం



ముంబయి : రోజుకో రికార్డ్ స్థాయిలో రూపాయి విలువ పతనం కొనసాగుతూనే ఉంది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత క్షీణించి నూతన రికార్డ్ కనిష్టానికి పడిపోయింది. బుధవారం డాలర్‌తో రూపాయి విలువ 13 పైసలు పతనమై డాలర్‌తో 85.87 కనిష్ట స్థాయికి దిగజారింది. భారత కరెన్సీ చరిత్రలోనే ఇది మరో రికార్డ్ కనిష్ట స్థాయి కావడం ఆందోళనకర అంశం. రూపాయి విలువ పడిపోవడం ద్వారా అనేక దిగుమతి ఉత్పత్తులు భారం కానున్నాయి. విదేశీ చెల్లింపులు పెంచాల్సి వస్తుంది. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో 85.82 వద్ద తెరుచుకున్న రూపాయి విలువ.. ఇంట్రాడేలో ఏకంగా 85.89 కనిష్ట స్థాయిని తాకింది. ఇది భారత దేశ చరిత్రలోనే రూపాయి ఆల్‌టైం పతనం. స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, ఇతర దేశీయ బలహీన ఆర్థికాంశాలు రూపాయి విలువను చతికిల పడేలా చేస్తున్నాయి. ఇంతక్రితం మంగళవారం సెషన్‌లోనూ 6 పైసలు కోల్పోయి 85.74 వద్ద ముగిసింది. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు బ్యారెల్ ధర 0.90 శాతం పెరిగి 77.74 డాలర్ల వద్ద ట్రేడింగ్ అయ్యింది. ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడానికి తోడు భారత విదేశీ మారకం నిల్వలు డిసెంబర్ 27తో ముగిసిన వారంలో 4.122 బిలియన్ డాలర్లు తరిగి 640.279 బిలియన్ డాలర్లకు పడిపోవడం భారత కరెన్సీపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. మరోవైపు భారత జిడిపి 2024-25లో 6.4 శాతానికి పరిమితం కానుందనే కేంద్ర గణంకాల అంచనాలు రూపాయిపైనా ఒత్తిడిని పెంచుతున్నాయని నిపుణులు భావిస్తున్నారు.. అంతర్జాతీయ మార్కెట్లో మిశ్రమ సంకేతాలతో బుధవారం భారత మార్కెట్లు స్వల్ప నష్టాలను చవి చూశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 50 పాయింట్ల నష్టంతో 78,148కు చేరగా.. నిఫ్టీ 18 పాయింట్ల నష్టంతో 23,688 వద్ద ముగిసింది. ఐటి, ఎఫ్ఎంసిజి, గ్యాస్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది.

## గడ్డాఫీ స్టేడియం నిర్మాణ పనులపై పీసీబీ ఛైర్మన్ ఆందోళన




లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియంలో పునరుద్ధరణ పనులను పరిశీలించారు పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ రజా నఖ్వీ. స్టేడియం వెలుపల పనులు పూర్తి కాకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం స్టేడియం లోపల ఆధునిక ఫ్లడ్ లైట్లు మరియు కొత్త స్క్రీన్ స్టాండ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ ప్రారంభం నాటికి ఈ పని పూర్తవుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తుంది. టోర్నమెంట్ ప్రారంభానికి కేవలం నెలన్నర సమయం మాత్రమే ఉంది. కానీ టోర్నమెంట్ ఏర్పాట్లు పూర్తి కాలేదు. తాజాగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఓ వీడియోను పోస్ట్ చేసింది. ఈ వీడియోలో పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ రజా నఖ్వీ టోర్నీ సన్నాహాలను పరిశీలించేందుకు లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియంకు వచ్చారు. స్టేడియం పరిస్థితి చూసి మొహ్సిన్ రజా కూడా ఆశ్చర్యపోయాడు. మైదానం నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో సిబ్బందిని పిలిపించి వివరాలు తెలుసుకున్నాడు. గడ్డాఫీ స్టేడియానికి వెళ్లే రోడ్డు శిథిలావస్థలో ఉంది. అయితే గ్రౌండ్ లోపలి నిర్మాణ పనులను ప్రశంసించారు. స్టేడియానికి ఇంకా తుది మెరుగులు దిద్దాల్సి ఉంది. గడ్డాఫీ స్టేడియంలో ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్ ఫిబ్రవరి 22న ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ జరగడానికి ఇంకా నెలన్నర సమయం మిగిలి ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ-ఫైనల్‌తో సహా 4 మ్యాచ్‌లు గడ్డాఫీ స్టేడియంలో జరగనున్నాయి. ఇదిలా ఉంటె టీమిండియా పాక్ లో పర్యటించనందున భారత్ ఆడే మ్యాచ్ లు హైబ్రిడ్ మోడల్ లో జరుగుతాయి. 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకున్న భారత్ 2017 ఫైనల్‌లో పాకిస్థాన్ చేతిలో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీని గెలవాలని టీమ్ ఇండియా పట్టుదలతో ఉంది.

# ఎర్రచందనం ఆరోగ్య ప్రయోజనాలు



ఎర్ర చందనంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ వంటి లక్షణాలు పుష్కలంగా నిండివుంటాయి. ఎర్ర చందనం కలపతో విలాసవంతమైన ఫర్నీచర్ తయారు చేస్తారు. ఖరీదైన బొమ్మలు, సంగీత వాయిద్యాలను తయారు చేస్తారు. ఔషధాల తయారీలోనూ ఎర్ర చందనాన్ని ఉపయోగిస్తున్నారని ఆయుర్వేద ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ఆయా లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఎర్ర చందనం చర్మ సమస్యల నుంచి కాపాడుతుంది. చర్మన్ని కాంతివంతంగా ఉంచుతుంది. శరీరంలో మంట, అధిక దాహం సమస్యలకు ఎర్ర చందనం చెక్ పెడుతుంది. దీర్ఘకాలిక దగ్గు, జలుబు ఎర్ర చందనంతో నయం అవుతుంది. నిపుణుల సూచన మేరకు ఎర్రచందనం వాడకంతో మధుమేహాన్ని నయం చేస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్ట్రిటిస్ సమస్యకు చికిత్స చేస్తుంది. ఇది నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కంటి వ్యాధులకు సహాయపడుతుంది. ఇది క్యాన్సర్‌తో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. ఇది అల్సర్ల నుంచి రక్తస్రావం కాకుండా నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యానికి, పెరుగుదలకు సహాయపడుతుంది. శరీరానికి మంచి కూలింగ్ ఏజెంట్‌గా ఉపయోగపడుతుంది. ఎన్నో రకాల చర్మ సమస్యలను నయం చేయడంలోనూ ఎర్ర చందనం సహాయపడుతుంది. ఇది వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఎర్ర చందనంలోని యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉన్నందున ఇది పరాన్నజీవి సంక్రమణను నిరోధించగలదు. పాము కాటుకు, తేళ్లు కుట్టిన వాటికి లేపనంగా ఉపయోగించవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, ఎర్ర చందనంలో పలు రకాల ఖనిజాలు కూడా ఉన్నాయి. ఎర్రచందనం కాపర్, యురేనియం, స్ట్రోంటియం, కాడ్మియం, జింక్ వంటి ఖనిజాలను కలిగి ఉన్నందున ఎర్రచందనం అనేక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇవి గాయాలను నయం చేయడానికి, రక్తం గడ్డకట్టడానికి, థైరాయిడ్ పనితీరుకు, మీ శరీరం ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేయడానికి, నరాల కణాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి.

# నిద్రకోసం మాత్రలు వేసుకుంటున్నారా..?



మరింత తీవ్రమైన సమస్యల విషయంలో డాక్టర్ నిర్ణీత పరిమాణంలో సిఫార్సు చేస్తే, అది సురక్షితంగా ఉంటుంది. కానీ సాధారణ సమస్యలలో కూడా తీసుకుంటే, అది ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను చూపడం ఖాయం. అందువల్ల, దానిని తీసుకోకుండా ఉండాలంటున్నారు పరిశోధకులు. చాలా మందికి నిద్రలేమి సమస్య ఉంటుంది. దీంతో కొందరు నిద్రమాత్రలు వేసుకునే అలవాటు చేసుకుంటారు. ఇది చాలా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. మీ మూత్రపిండాలు, కాలేయం రెండూ దెబ్బతింటాయి. అమెరికన్ సైకియాట్రిక్ అసోసియేషన్ నివేదికలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెల్లడయ్యాయి. ఈ నివేదిక ప్రకారం.. ప్రపంచంలోని పెద్దవారిలో మూడింట ఒకవంతు మంది నిద్రలేమి సమస్యతో పోరాడుతున్నారు. దీని వల్ల చాలా మంది నిద్రమాత్రలు వేసుకోవాల్సి వస్తోంది. ఈ మందులు చాలా దుష్ప్రభావాలను కలిగి ఉంటాయి. అటువంటి పరిస్థితిలో డాక్టర్ సలహా లేకుండా వాటిని తీసుకోకుండా ఉండాలి. నిద్రమాత్రల వల్ల కలిగే నష్టాలు ఏమిటో తెలుసుకుందాం. నిద్ర సమస్యలతో బాధపడేవారికి స్లీపింగ్ మాత్రలు ఉపయోగపడతాయి. తీవ్రమైన నిద్రలేమి సమస్యల విషయంలో వైద్యులు ఈ మందులను ఇస్తారు. స్లీపింగ్ పిల్స్ మెదడులోని రసాయనాలను ప్రభావితం చేస్తాయి. ఆ రసాయనాలు నియంత్రిస్తాయి. ఆ తర్వాత నిద్రలో సమస్య ఉండదు. మరింత తీవ్రమైన సమస్యల విషయంలో డాక్టర్ నిర్ణీత పరిమాణంలో సిఫార్సు చేస్తే, అది సురక్షితంగా ఉంటుంది. కానీ సాధారణ సమస్యలలో కూడా తీసుకుంటే, అది ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను చూపడం ఖాయం. అందువల్ల, దానిని తీసుకోకుండా ఉండాలంటున్నారు పరిశోధకులు.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యం
# పాకిస్థాన్ నుంచి లాగేసుకుంటారా?



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 వచ్చే నెలలో పాకిస్తాన్‌లో నిర్వహించనున్నారు. అక్కడ టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమవుతుంది. చాలా ఏళ్ల తర్వాత పాకిస్థాన్‌లో ఐసీసీ టోర్నీ నిర్వహిస్తున్నప్పటికీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కష్టాలు మాత్రం తగ్గే సూచనలు కనిపించడం లేదు. తాజాగా ఈ టోర్నీ హోస్టింగ్‌ను తీసేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎందుకంటే ఈ టోర్నీలో మ్యాచ్‌లు జరగాల్సిన మూడు స్టేడియాలు ఇంకా సిద్ధంగా కాలేదని సమాచారం. ఈ స్టేడియాలన్నింటిలో గత ఏడాది చివరికల్లా పనులు పూర్తి కావాల్సి ఉండగా ఇంతవరకు జరగలేదు. స్టేడియాలను సిద్ధం చేయడానికి పాకిస్తాన్ గడువును కోల్పోయింది. అయితే ఇప్పుడు మొత్తం టోర్నమెంట్ వేరే దేశానికి మారవచ్చని వార్తలు కూడా వచ్చాయి. ఇప్పుడు ఈ మొత్తం వ్యవహారంపై పీసీబీ ప్రకటన విడుదల చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయని, లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియం, కరాచీలోని నేషనల్ బ్యాంక్ స్టేడియంలో నిర్మాణ పనులు గడువులోగా లేదా ఆ సమయంలో పూర్తవుతాయని పిసిబిని ఉటంకిస్తూ 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పేర్కొంది. బుధవారం తెల్లవారుజామున ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు జరిగే పాకిస్థాన్‌లోని ప్రదేశాలకు సంబంధించిన వీడియోలు చాలా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇందులో లాహోర్, కరాచీ, రావల్పిండి పేర్లు ఉన్నాయి. ఒక స్టేడియంలో ప్లాస్టర్ పనులు కూడా పూర్తి కాలేదని ఓ నివేదిక పేర్కొంది.

# కుంకుమపువ్వు పాలు.. ఆరోగ్యానికి లాభామా..!



కుంకుమ పువ్వును గోల్డెన్ స్పైస్ అని అంటారు. దీన్ని గోరు వెచ్చని పాలలో కలిపి తాగడం వల్ల మానసిక, శారీరక ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. కుంకుమపువ్వులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పాలు తాగితే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది. శరీరానికి కాల్షియం, విటమిన్ డి, ఫాస్పరస్ వంటి అవసరమైన పోషకాలు అందుతాయి. కుంకుమ పువ్వు పాలు తాగితే మానసిక సమస్యలు దూరం అవుతాయి. ఈ పాలు తాగడం వల్ల మెదడుకు విశ్రాంతి లభిస్తుంది. ఒత్తిడి మాయం అవుతుంది. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగడం వల్ల పేగులు కదలికలు ఆరోగ్యంగా మారుతాయి. దీంతో జీర్ణ సంబంధిత సమస్యలు రావు. అజీర్తి, మలబద్ధకం కంట్రోల్ అవుతుంది. కుంకుమ పువ్వులో క్రోసిన్, సఫ్రానల్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి వ్యాధి నిరోశధకశక్తిని పెంచుతాయి. కుంకుమ పువ్వు పాలు తాగితే ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండొచ్చు. కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. కుంకుమ పాలలో ఉండే క్రోసిన్ వంటి సమ్మేళనాలు జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అభిజ్ఞా పనితీరు మెరుగుపరుస్తాయి. కుంకుమ పువ్వు పాలు తాగితే మానసిక సమస్యలు దూరం అవుతాయి. ఈ పాలు తాగడం వల్ల మెదడుకు విశ్రాంతి లభిస్తుంది. ఒత్తిడి మాయం అవుతుంది. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగడం వల్ల పేగులు కదలికలు ఆరోగ్యంగా మారుతాయి. దీంతో జీర్ణ సంబంధిత సమస్యలు రావు. అజీర్తి, మలబద్ధకం కంట్రోల్ అవుతుంది. కుంకుమ పువ్వు పాలు తాగడం వల్ల లంగ్స్ హెల్త్ మెరుగుపడుతుంది. కుంకుమ పాలలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శ్వాస సమస్యలను దూరం చేస్తాయి. దగ్గు, జలుబు, ఆస్తమా నుంచి ఉపశమనం లభిస్తుంది. కుంకుమ పాలలో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కుంకుమ పాలు తాగితే కొలెస్ట్రాల్ కరుగుతుంది. గుండె పనితీరు మెరుగుపడుతుంది.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు



మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. అయితే, బులియన్ మార్కెట్‌లో ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు పెరుగుతూనే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. అయితే, బులియన్ మార్కెట్‌లో ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు భగ్గుమంటున్నాయి.. కొత్త ఏడాది ప్రారంభంలో కూడా ధరలు చుక్కలు చూపిస్తుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.. తాజాగా, గోల్డ్ ధర స్వల్పంగా పెరగగా.. సిల్వర్ ధర తగ్గింది. గురువారం (09 జనవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.72,260, 24 క్యారెట్ల పసిడి ధర రూ.78,830 గా ఉంది. వెండి కిలో ధర రూ.92,400 లుగా ఉంది.

# కమిన్స్‌కు రెస్ట్.. అతని స్థానంలో బాధ్యతలు చేపట్టిన స్టీవ్ స్మిత్!




బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో భారత్‌ను 3-1తో ఓడించిన ఆస్ట్రేలియా జట్టు ఇప్పుడు శ్రీలంకలో పర్యటించనుంది. శ్రీలంకతో ఆస్ట్రేలియా 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ పర్యటనకు ఆస్ట్రేలియా జట్టుకు స్టీవ్ స్మిత్‌ను కెప్టెన్‌గా నియమించింది. ఈ సిరీస్‌లో పాట్ కమిన్స్‌కు విశ్రాంతినిచ్చారు. శ్రీలంకతో టెస్టు సిరీస్ సందర్భంగా పాట్ కమిన్స్ రెండో బిడ్డకు తండ్రి కానున్నాడు. దీంతో అతడిని ఈ సిరీస్ నుంచి తప్పించాలని నిర్ణయించుకున్నారు. శ్రీలంకతో జరిగే 2 టెస్టు మ్యాచ్‌ల కోసం ఆస్ట్రేలియా జట్టులో మిచెల్ మార్ష్‌కు చోటు దక్కలేదు. భారత్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో మార్ష్ ఆస్ట్రేలియా జట్టులో సభ్యుడు. ఈ సిరీస్‌లో పేలవ ప్రదర్శన కారణంగా జట్టు నుంచి అతన్ని తొలగించినట్లు సమాచారం. ఈ సమయంలో అదే ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ గాయపడ్డాడు. దీంతో ఆస్ట్రేలియా జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. శ్రీలంక టూర్‌లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. అతను చాలా కాలంగా టెస్టు క్రికెట్ ఆడటంలేదు. అయితే శ్రీలంక స్పిన్‌కు అనుకూలమైన వికెట్‌పై మాక్స్‌వెల్ పెద్ద ప్రభావం చూపగలడని అంతా భావించారు. శ్రీలంకతో టెస్టు సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టులో పలువురు యువ ఆటగాళ్లకు చోటు కల్పించింది. కూపర్ కొన్నోలీ తొలిసారిగా ఆస్ట్రేలియా టెస్టు జట్టులోకి వచ్చాడు. ఇది కాకుండా టాడ్ మర్ఫీ, మాథ్యూ కుహ్నెమాన్‌లను శ్రీలంక పర్యటన కోసం టెస్ట్ జట్టులో చేర్చారు. స్కాట్ బోలాండ్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్ ఫాస్ట్ బౌలింగ్‌పై దాడి చేయడం కనిపిస్తుంది. ఈ జట్టులో నాథన్ మెక్‌స్వీనీకి కూడా చోటు కల్పించారు. శ్రీలంకతో ఆస్ట్రేలియా టెస్టు జట్టు: స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, కూపర్ కొన్నోలీ, ట్రావిస్ హెడ్ (వైస్ కెప్టెన్), జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, శామ్ కాన్స్టాన్స్, మాట్ కుహ్నెమన్, మార్నస్ లాబుస్‌చాగ్నే, నాథన్ లియాన్, నాథన్ మెక్‌స్వీనీ, టాడ్ మర్ఫీ, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్.